# ఉత్తరోత్తరం

— అరణ్యఘోష్

శ్రీ/శ్రీమతి..............................గారి,
మీరు దయతో పంపిన కథ కవిత ఫోటో నవల......ను పరిశీలించడం జరిగింది. అది మేము ఉపయోగించుకునే అవకాశం లేనందు వల్ల మీకు పంపిస్తున్నాము.

కృతజ్ఞతలతో
ఎడిటర్

ఇలా ఉంటాయ్ సాధారణంగా మన రచనలను తిప్పి పంపే పత్రికల వాళ్ళ ఉత్తరాలు. ఈ ఉత్తరం ఎంత సాదాగా, డల్‌గా, ఉంటుందంటే మనకి ఆ ఉత్తరాన్ని వెంటనే పత్రికల వాళ్ళకి తిప్పి పంపబుద్ధివేస్తుంది.

ఎడిటర్ గారికి.
నా కథ నచ్చలేదంటూ మీరు రాసిన ఉత్తరం నాకే మాత్రం నచ్చని కారణంగా దానిని మీకు తిప్పిపంపిస్తున్నాను. మరింత ఆసక్తి కరమయిన ఉత్తరాలు వ్రాయడానికి ప్రయత్నించండి.

కృతజ్ఞతలతో
రచయిత/రచయిత్రి.

అది ఓ ఉత్తరం కూడా చూపించాలని అనిపిస్తుంది. అవును! మరి అంతకంటె ఆసక్తికరంగా ఆసక్తికలవాళ్ళ ఉత్తరాలు ఎలా రాయాలి! ఆయా పత్రికల పాలసీకి, ఆయా పత్రికల ధోరణికి, పత్రికల్లో ఉన్న విభిన్న తరగతులను అనుసరించి ఆ ఉత్తరాలు కూడా వాటి మూసలో తయారు చేస్తే అవి ఆ పత్రికల్లో వచ్చే రచనల కంటె ఆసక్తి కరంగా ఉంటాయని నా అనుమానం. ఇలా వివిధ తరగతుల పత్రికల వారి కోసం తయారు చేసిన కొన్ని "ప్రచురణకు స్వీకరించ"ని విషయం తెలిపే ఉత్తరాలు పై కందిస్తున్నాం. ఇవి రచయిత/త్రులకు చాలా ఆసక్తికరంగా, ప్రోత్సాహకరంగా కనిపిస్తాయ్ అని ఆశ!

పిల్లల పత్రిక


ఏయ్, అమ్మదొంగా! ఇక్కడున్నావా!
ఏమిటోయ్ అమ్మ చెప్పిన కథలేదా? భలేబాగుంది! చాలా బాగుంది! కాని అది మన పత్రికలో వేయటం కుదరదన్నా! ఎందుకని అని అడకేం? తాయిలం పెడతా! అందుకని ఆ కథ తిప్పి విసిరేస్తున్నా కింద పడిపోకుండా పట్టుకోవాలి! ఏం? ఏమీ అనుకోకేం? వన్..టూ..త్రీ..

టాటా, చీరియో
ఎడిటరు



సాహితీ పత్రిక

హే సాహితీ బంధూ,
తద్విరచితమయిన రచన మాకెందందు నందెంతయో మెండుగ ప్రమోదము కలిగించియున్నది. తత్‌రచన యందలి అత్యద్భుతశైలి పండిత పామరులకు సైతము విందు కలిగించు భావ, బట్టతల వారిని కూడా రోమాంచితులను గావించు కథా




కథనంబు-ఇవి యన్నియును పంచామృతమువలె చదువరుల ఆకర్షించుననుటలో మాకెట్టి సందియములేదు. అయినను కడుంగడు కారణంబుల వల్ల మీ రచనారాజమును స్వీకరించలేని మా దుస్థితిని తలచి తలచి వ్యధ నొందుచున్నాము. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు అవసరమయిన శాంతి సుహృద్భావాలను మీకు కలుగ జేయాలని పరమేశ్వరుని ప్రార్థిస్తూ.

భవదీయ
సంపాదకుడు

డిటెక్టివ్ పత్రిక

హహ్హహ్హా.. మిస్టర్!
మీరు నీలి రంగుకవరులో వేలిముద్రలేమీ పడకుండా జాగ్రత్త తీసుకుని పంపిన రచన—— —— —— —— —— నిజంగా మీ అద్భుత రహస్య పన్నుగడకు పరాకాష్ఠ! ఆఖరి క్షణం వరకు గుండెలర చేతిలో పెట్టుకునేంత సస్పెన్స్‌తోనూ, టెర్రర్‌తోనూ నిండి వున్న ఆ రచనను అనేకసార్లుకు పోస్ట్‌మార్టమ్ చేసిన పిదప పరిశోధన కందని కారణాల వల్ల నిర్దాక్షిణ్యముగా తిప్పి పంపాలని నిర్ణయించుకున్నాము. అయితే ఇంత మాత్రాన మీరు పట్టుబడిపోయి

సత్తా భావించ నక్కర్లేదు. మరెన్నో ఎత్తులు ఆలోచించి మా పత్రికను మీరలా మెన్నాడతారనీ, మరెన్నో రచనలు పంపడం ద్వారా ప్రతీ



కారం తీర్చుకుంటారనీ ఆశిస్తున్నాము. ఏదో కరోజు మి పథకం ఫలించకపోదని మా విశ్వాసం!

కథల ప్రచురణ కోసం రికమండేషన్లు అనబడే బ్లాక్ మెయిలింగ్ చేశారంటే జాగ్రత్త! ధాం!

ఎడిటర్

సినిమా పత్రికలు

డియర్ హీరో హీరోయిన్,

మీరు మా పత్రికలో ప్రచురణార్థం పంపిన కథ వ్యాసం ఇంటర్వ్యూ————— ప్రివ్యూకరించడం జరిగింది. ఏ యాంగిల్ షాట్ నుంచి చూసినా అది సినీజనిక్‌గా ఎంతో కావుందని మా సంపాదక దర్శకవర్గం అభిప్రాయపడ్డాము. ఇంటర్వెల్ వరకూ కూడా ఎన్నో అనూహ్యమయిన మలుపులతో, మెలోడ్రామాతో నిండి సీట్‌మీద కూర్చోకుండా చదివేలా చేసింది. అయితే క్లైమాక్స్ చేరుతున్నకొద్దీ సీట్ల కింద నిద్రపోయేలా చప్పబడిపోయింది. అంచేత మీ రచనను మీబాక్సాఫీస్‌కే చేరుస్తున్నాము. దీనికి మంచి ముగింపు అద్భుతమయిన క్లైమాక్స్ తప్పక ఎక్కడో ఉండే ఉంటాయ్. వెంటనే వెతకటం ప్రారంభించండి. ఎన్ని శత దినోత్సవాలయినా సరే మీరు వెతుకుతూనే ఉండండి మేము వేచి ఉండగలము. లేదా మరో రచన ప్రారంభించండి.

మీ సంపాదక దర్శకులు

విప్లవ పత్రికలు

సెభాష్ కామ్రేడ్,

మీరు ప్రవహింపజేసిన లావా (రచన)————— మా కార్యాలయాన్ని తాకింది. అందులో మీరు నింపిన నిప్పులు, వేడిరక్తం, వాడి పోరాటం మమ్మల్ని పోలీస్ ఎన్‌కౌంటర్లో ఎదుర్కొంది. ఎటూ తప్పించుకోడానికి వీల్లేని పరిస్థితులు మీ రచనను తిప్పిపంపిస్తున్నాము. కారణం ఏమిటి అన్న ప్రశ్నను మీరు బూర్జువా గుండెల్లో తుపాకి తూటాలా మా గుండెల్లోకి దించవచ్చు. ఈ ప్రశ్న రానున్న విప్లవమంత సహజం కామ్రేడ్! మీ రచనలో నిప్పులకు నివ్వురు కప్పిందని మా అనుమానం! అలాగే వేడి రక్తంలో ప్లాస్మా లేదని మా కనిపిస్తోంది అంచేత దానిని వేడి నిశ్శబ్దంగా పాతక విప్లవ కారులు భావించే ప్రమాదం ఉంది. మరింత వేడిని, వేడినీ, రక్తాన్నీ చిలికించ గలిగితే మరో రచనను మాకు పంపగలరు-అందులో వారి ప్రాణం ఉండేటట్లు కూడా జాగ్రత్తలు తీసుకోండి కామ్రేడ్- కనీసం మీ రచనల్లోనయినా విప్లవం రావాలని ఆశిస్తూ.

—కామ్రేడ్ సంపాదక

సాహస రసపత్రికలు

హాయ్ జో!


వట్! అదరగొట్టావ్ జో! మీ రచన మాకెక్కేయింద గానీ మేము వేసే కథలకూ "నాగలోకం-వక్క-" అంతరేదన్నదుస్తోంది! ఠా! ఊఫ్! హా! భో! ఫడేల్! హామ్—యస్ డియర్- ఇలాంటి స్టఫ్ కావాలి మనకు! ఓ కే? దూకుడో- కళ్ళు మూసుకుని ఇలాంటి రచనల్లోకి జంప్ చేసేయ్! సాదా ప్రేమ కథ పత్రికలు వేరే ఉన్నాయ్ ఫుష్! ఇలాంటి థ్రిల్‌స్టోరీ మాకు రావటం రికార్డ్ బ్రేక్-త్రీ చీర్స్‌పాల్! బెటర్‌లక్ —

డుడూం డూష్—
ఎడిటర్

సెక్స్‌ని ప్రచారం చేస్తున్న వారపత్రికలు

అబ్బా-హా-ఉఫ్! అహా! ఊ-ఆ! అమ్మా-అయ్యో-

మీరు పంపిన మన్మధబాణం (రచన)...... అబ్బ తలుచుకుంటేనే ఇదయిపోతోంది- అహో! అబ్బ-స్స! చదువుతున్నంత సేపూ ఒళ్ళంతా పొంగిపోతూ-ఛీ-పాడు! ఎంతో ప్రాక్టికల్ నాలెడ్జ్ ఉంటేనేగానీ అంత ఇదిగా రాయలేరు కదూ, రచనల్లో మరింత



కసి-స్స-అబ్బా- ఇంకా- ఆపకు-హ! ఉ-ఇరికిందాలి? ఆ మంచం మీద వర్ణన మరింత అబ్బ-హా! జుగుప్సాకరంగా- స్స-కళ్ళకెదురుగ్గా జరుతున్నట్లు- ఉస్- ఉఫ్- ఊహించుకుంటేనే ఏదో అయిపోయేలా ఉండాలి! భాష- మరింత కిందకు- బొడ్డుకిందకు దిగజార్చాలి! మరింత గాఢంగా ఏకమయి హత్తుకుపోయేలా- నగ్నంగా కథ వ్రాయగలిగితే మా పత్రికను మర్చిపోకండే?

అహో-అబ్బ-అమ్మ- ఉస్-

ఎడి-హ-ఉ-హమ్మ-ఇంకా టర్

గే యా ల ప త్రి క

గేయ మిత్రులు......గారికి
మీరు పంపిన గేయం!
చదివామోయ్! నేస్తం!
అమ్మ-అ కే-అదే వేయం!
ఎందుకంటే నుత్తమయం!
పూర్తిగా అది హేయం!
వేస్తే ఒక్కటే భయం!
చదివిన పాఠకులకు గాయం!
అవక తప్పదు ఖాయం!
తిప్పిపంపుతున్నాం ఇంకా నయం!

స్త్రీ ల ప త్రి క లు

చెల్లీ సౌభాగ్యవతీ-


నీ రచన...... చేరిందమ్మా! ఈ మధ్య చదవటం కూడా జరిగింది. మండు వేసవిలో చల్లటి మంచిగంధం పూసిన అనుభూతి కలిగిన మాట నిజమే! అయినా మీ రచనను తిప్పి పంపుతున్నామంటే మేము ఎంతటి శీతలంలో ఉన్నామో మీరూహించుకోవచ్చు. పత్రికకు మరింత శీతలం కమ్మకుండా కాపాడే రచనలు చేస్తే తప్పక మాకు పంపుతారని మా ఆశ.

బొట్టు కాటుకలతో మీ సంపాదకురాలు

హా స్య ప త్రి క లు

హల్లో హల్లో హల్లో హల్లో సార్ మేడమ్ హల్లో! హల్లో! !

మీరు పంపిన హాస్య రచన...... అబ్బో- అబ్బో- అహ్వా హ్వా హ్వా-ఎంత గిలిగింతలో-అమ్మ -పొట్టపగిలిపోయిల్దండీ బాబూ! మొదటి వాక్యం నుంచి చివరివాక్యం వరకూ అబ్బో-అబ్బో-ఒక్క అక్షరం కూడా చదవడానికి పనికిరాకుండా తయారు చేయ గలి




గారు. అబ్బ-ఏం జోకేశారండీ అది హాస్యరచన అంటూ! ఇలాగే మంచి మంచి జోకులు తయారు చేసి పంపితే మీ కథల్ని జోకుల్ని రాయడం నేర్చుకున్న వెంటనే మీ రచనలు మాకే పంపాలని కోరుకునే.

ఉంటానండీ అహ్వా హ్వా హ్వా హ్వా-

సంపాదకుడు


With Best Compliments From

**MS. SUMRA AUTOMOBILES,**

*SHASTRI MARKET JALANDHAR*